మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

ఎమ్మెల్యేల అరాచకాలకు అడ్డేదీ?

సెటిల్మెంట్లు.. బెదిరింపులు.. భూదందాలు.. టోల్‌గేట్ల వద్ద వీరంగాలు!

అధికారం అండతో రెచ్చిపోతున్న కూటమి ఎమ్మెల్యేలు

రాష్ట్రంలో ఎక్కడ చూసినా మట్టి తవ్వకాల సెటిల్మెంట్లు.. బెదిరింపులు.. టోల్‌గేట్ల వద్ద దౌర్జన్యాలు.. భూముల వివాదాల్లో దందాలు.. భూకబ్జాలు.. ఇవీ కూటమి ఎమ్మెల్యేలు చేస్తున్న అరాచకాలు. అధికారం చేతిలో ఉందని కూటమి ఎమ్మెల్యేలు రెచ్చిపోతున్నారు. రోజురోజుకూ ప్రజాప్రతినిధుల ఆగడాలు పెరిగిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రెడ్ బుక్ రాజ్యంలో ఎమ్మెల్యేలే ఇలా బరితెగించి దమనకాండ చేస్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మట్టితవ్వకాల సెటిల్మెంట్లు చేస్తున్న వీడియో నెట్టింట వైరల్ గా మారింది. అలాగే ఏటీఎస్ ల నిర్వాహకులను మంత్రి రాంప్రసాద్ రెడ్డి అనుచరులు బెదిరించారు. మరోవైపు టోల్ చార్జీలు చెల్లించకుండా చింతమనేని అనుచరులు రెచ్చిపోయారు. ఇంకోవైపు రూ.100 కోట్ల భూమి కబ్జాలో మంత్రి అనగాని, ఎమ్మెల్యే పులివర్తినాని పాత్రలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యే దగ్గుపాటిపై మహిళ ఫిర్యాదు చేసింది. ఇలా రోజుకో ఎమ్మెల్యే అరాచకాలు బయటపడుతున్నాయి. ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన చంద్రబాబు ప్రభుత్వం.. అసలు ఆ అంశాన్ని పట్టించుకోవడం లేదు. సీఎం చంద్రబాబు వీటిపై సీరియస్ అయినట్లు నటించడం తప్ప కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



- సెటిల్మెంట్లు, దందాలు, దాడులకు పులిగొల్ముతూ విధ్వంసం
- తాజాగా జనసేన ఎమ్మెల్యే బాలరాజు మట్టితవ్వకాల సెటిల్మెంట్
- సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియోలు
- ఏటీఎస్ ల నిర్వాహకులకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి అనుచరుల బెదిరింపులు
- స్థల వివాదంలో ఎమ్మెల్యే దగ్గుపాటి బెదిరిస్తున్నారని మహిళ ఫిర్యాదు
- రూ.100 కోట్ల భూ కబ్జాలో మంత్రి అనగాని, ఎమ్మెల్యే పులివర్తి నాని పాత్రపై ఆరోపణలు
- టోల్ చార్జీ కట్టకుండా సిబ్బందిపై చింతమనేని అనుచరుల గూండాగిరీ
- కూటమి ప్రభుత్వం వచ్చిననాటి నుంచి కొనసాగుతున్న దౌర్జన్యాల పరంపర
- శృతిమించిన ఆగడాలతో ప్రజలు, సామాన్యుల బెంబేలు
- చంద్రబాబు పాలనలో ప్రజాప్రతినిధుల దందాపై తీవ్ర విమర్శలు - మిగతా 2,3 పేజీల్లో..

Main Edition
10 Oct 2026 Page No. 1